క్లుప్తంగా

లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భిక్షంరెడ్డి



నూతన కమిటీ సభ్యులు

చిట్యాల : ది చిట్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం జరిగిన అసోసియేషన్ సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, అధ్యక్షుడిగా జగిని భిక్షంరెడ్డి, ఉపాధ్యక్షులుగా పంతంగి శ్రీనుగౌడ్, మైల రాములుయాదవ్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు లింగయ్యగౌడ్, కోశాధికారిగా జమాండ్ల నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శిగా అక్రమ్, కార్యవర్గ సభ్యులుగా బొడ్డు శంకర్‌గౌడ్, ఊషయ్య, వనం సంజీవ, ఆవుల మల్లేష్ యాదవ్, నల్ల మల్లారెడ్డి, చిట్యాల అమరేందర్‌కుమార్, రావుల చిన్న మల్లారెడ్డి, రావుల కరుణాకర్‌రెడ్డి, ఉయ్యాల వెంకన్నగౌడ్‌లు ఎన్నికయ్యారు.

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నార్కట్‌పల్లి : బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేసిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీకి గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బత్తుల ఉషయ్య మాట్లాడుతూ 16 ఏళ్ల క్రితం ఏడారిగా ఉన్న ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయించిన వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డే భూపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఐతరాజు యాదయ్య, యానాల రాంరెడ్డి, దార యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

14వ రోజుకు చేరిన రిలే దీక్షలు



దీక్ష చేస్తున్న గ్రామస్తులు

మునుగోడు : మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 14వ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, ఉప సర్పంచ్ ఆకుల అనిల్, పోగుల సుధాకర్‌రెడ్డి, నందిపాటి వెంకన్న, మునుకుంట్ల మల్లయ్య, లక్ష్మయ్య, యాదయ్య, శంకరయ్య, ముత్తయ్య, శేఖర్, లచ్చయ్య, వెంకన్న, వెంకటేష్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీ కోమటిరెడ్డి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నార్కట్‌పల్లి : మండలంలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆరో వార్డు సభ్యురాలు చెరుకుపల్లి ఎల్లమ్మ కుమారుడు చెరుకుపల్లి రవి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో తక్షణ సహాయం కింద రవి కుటుంబానికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.10 వేలు అందజేశారు. గురువారం మరోసారి ఎంపీ కోమటిరెడ్డి రూ.50 వేలను రవి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ద్వారా అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడెం ఉప సర్పంచ్ వడ్డే భూపాల్‌రెడ్డి, చౌడంపల్లి ఉప సర్పంచ్ దామర ఉదయ్‌కుమార్, దూడల సైదులు, చెరుకుపల్లి శాంతికుమార్, చెరుకుపల్లి బక్కయ్య, దేశిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రవి, దామర రాములు, సురేష్ తదితరులున్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

కేతేపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేతేపల్లి ఎంపీడీఓ కార్యాలయం ముందు వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం పద్దెనిమిదో రోజుకు చేరుకుంది. సమ్మెలో సంఘం మండల అధ్యక్షురాలు తండు సుమీల, కాడంగి వీరభద్రయ్య, సంధ్యారాణి, బయ్య రాణి, మరియరోజా, సరిత, భాగ్యలక్ష్మి, విజయ పాల్గొన్నారు.

జియో 5 జీ సేవలు ప్రారంభం

నకిరేకల్ : నకిరేకల్‌లో రిలయన్స్ జియో ట్రూ-5జీ సేవలను గురువారం సీఐ రాఘవరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ నాగిరెడ్డి, జేసీఎం శ్రవణ్, వాహిద్, రవితేజ, మహేష్, సైదులు పాల్గొన్నారు.

గోరుపైనే చిత్రలేఖనం

- ప్రముఖులు, పండుగల చిత్రాలు వేస్తూ ప్రశంసలు అందుకుంటున్న కారింగు జానయ్యగౌడ్
- తెలుగుబుక్ ఆఫ్ నేషనల్ రికార్డ్స్‌లో పేరు నమోదు
- తెలంగాణ బుక్ ఆఫ్ స్టేట్ రికార్డ్స్‌లో 30దేశాల జాతీయ పతకాలు



అప్పటి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న జానయ్యగౌడ్ (ఫైల్)



జానయ్య గోటిపై వేసిన ప్రముఖుల చిత్రాలు

కనగల్: గోరునే కాన్వస్‌గా మలుచుకుని ఓ చిత్రకారుడు వివిధ రకాల చిత్రాలు గీస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. తన ప్రతిభతో జాతీయ నాయకులు, పతాకాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, జాతీయ పండుగలకు సంబంధించిన పెయింటింగ్స్ వేస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు కనగల్ మండలం బుడుమర్లపల్లి గ్రామానికి చెందిన కారింగు జానయ్యగౌడ్. 18 ఏళ్లుగా తన బొటన వేలు గోరును 20సెంటీ మీటర్ల పొడవు, 2సెంటీ మీటర్ల వెడల్పుతో పెంచాడు. ఆ గోరుపై ప్రముఖులు, పలు పండుగల ప్రఖ్యాతిని తెలిపే విధంగా చిత్రలేఖనం చేస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నాడు. జానయ్య ప్రస్తుతం కనగల్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తున్నాడు.

జానయ్య గోటిపై వేసిన పెయింటింగ్స్

తన బొటన వేలి గోటిపై 279అక్షరాలతో కూడిన జాతీయ గీతంతో పాటు జాతీయ జెండా చిత్రాన్ని వేశాడు. తెలంగాణ రాష్ట్ర చిహ్నాలైన పాలపిట్ట, జమ్మిచెట్టు, తంగేడు పువ్వు, జింక, తెలంగాణ తల్లి చిత్రాలను చిత్రీకరించాడు. మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, స్వామి వివేకానంద, గాంధీ, భగత్‌సింగ్, ప్రధాని మోదీ, తెలంగాణ సీఎం కేసీఆర్ వంటి బొమ్మలను తన గోటిపై పెయింటింగ్ వేసుకున్నాడు. రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత చిత్రాలతో పాటు తెలుగు ప్రపంచ మహాసభల సందర్భంగా తన గోటిపై తెలంగాణ తల్లి చిత్రాన్ని, తెలుగు వర్ణమాల, 1000సంవత్సరాల కాలానికి చెందిన మూడు కంద పద్యాలను రాశాడు. వీటితో పాటు పలు పండుగల ప్రాముఖ్యతలు, వాటి విశేషాలు, జాతీయ ఓటర్ల దినోత్సవం, హరితహారం లోగో వంటి వాటిని తన గోరుపై చిత్రీకరించాడు. సందర్భానుసారంగా తన గోరుపై భరతమాత, ప్రపంచ పర్యావరణ దినోత్సవం, సబ్బులు, పెన్సిళ్లు, చాక్ పీసులు వంటి వాటి ప్రత్యేకతలపై పలు పెయింటిగ్స్ వేశాడు.

జానయ్యకు వచ్చిన అవార్డులు...

- 12సెంటీ మీటర్ల పొడవు, 2సెంటీ మీటర్ల వెడల్పు గల తన గోరుపై 279అక్షరాలు గల జాతీయ గీతాన్ని ఇంగ్లిష్‌లో రాసిన సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ నేషనల్ అవార్డును గతంలో పనిచేసిన కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ చేతుల మీదుగా అందుకున్నాడు.
- 9 సెంటీ మీటర్ల పొడవు గల గోరుపై 30దేశాల జాతీయ జెండాలను వేసిన సందర్భంగా తెలంగాణ బుక్ ఆఫ్ స్టేట్ అవార్డ్ దక్కించుకున్నాడు.
- సేవ్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ రవీందర్ చేతుల మీదుగా సన్మానం పొందాడు.

గోరు సంరక్షణకు చర్యలు

గోరు సంరక్షణకు జానయ్య అనేక చర్యలు తీసుకుంటున్నాడు. గోరును వారానికి ఒకసారి నెయిల్ పెయింట్ వేసుకుంటాడు. ఈ పెయింటింగ్‌తో గోరు రక్షణగా ఉంటుందన్నాడు. దేశ వ్యాప్తంగా కరోనా వైరస్ వ్యాపించిన సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన లాక్‌డౌన్ సమయంలో తన ప్రతిభను ప్రజలకు చూపించాలని, సామాజిక దూరాన్ని పాటించి మాస్కులు ధరించాలని గోరుపై కోవిడ్‌-19చిత్రాన్ని వేసి అవగాహన కల్పించాడు. గిన్నిస్‌బుక్ రికార్డ్స్‌లో తన పేరు నమోదు కావాలని అందుకు భవిష్యత్‌లో మరింత కృషిచేస్తానని జానయ్య తెలిపాడు.

లక్ష ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యం



ఉదయ సముద్రం చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : లక్ష ఎకరాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ ముందుకు వెళ్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతం కావడంతో గురువారంఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ప్రాజెక్టు వద్ద సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టుకు 2007లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేస్తే 16 ఏళ్ల తరువాత పంప్ హౌజ్ ట్రయల్ రన్ పూర్తయిందన్నారు. ప్రాజెక్టుకు చెందిన కుడి, ఎడమ కాలువ పనులు కూడా త్వరలోనే పూర్తవుతాయని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యానాల అశోక్‌రెడ్డి, సర్పంచ్ యానాల మాధవి, గోసుల భద్రాచలం, కొత్త నర్సింహ, మధు, సతీష్, బాలకృష్ణ, ఎంపీటీసీలు మేకల రాజిరెడ్డి, చిరుమర్తి యాదయ్య, దుబ్బాక పావని శ్రీధర్ తదితరులున్నారు.

వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హ్యాండ్‌బాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, హ్యాండ్‌బాల్ శిక్షణ శిబిరం నిర్వాహకులు, జాతీయ స్థాయి క్రీడాకారుడు జాల సాయిరాజ్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎండీ ఉస్మాన్ ఉన్నారు.

పేదింటి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి భరోసా

కేతేపల్లి : పేదింటి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి కొండంత భరోసా అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 50 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, చెక్కులు, 10 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.5లక్షల విలువైన చెక్కులను గురువారం ఆయన కేతేపల్లిలో పంపిణీ చేసి మాట్లాడారు. పేదింటి ఆడపిల్లల వివాహాలు తల్లిదండ్రులకు భారం కాకూడదనే సదుద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, డీటీ దివ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, సర్పంచులు కోట వెంకటేశ్వరా వు, కట్ల శ్రవణ్, బచ్చు జానకిరాములు, ఎంపీటీసీలు ఎ.వెంకన్న, దాచేపల్లి నర్మదనాగేశ్వరావు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల అభివృద్ధే ధ్యేయం



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

చండూరు : గట్టుప్పల మండలంలోని చేనేత కార్మికుల అభివృద్ధే ధ్యేయంగా మంత్రి కేటీఆర్ ముందుకు సాగుతున్నారని ఆయన వ్యక్తిగత సహాయకుడు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో చేనేత, జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ వెంకటేశంతో కలిసి కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టుప్పల, తేరట్‌పల్లి రెండు చేనేత క్లస్టర్లకు కలిపి గతంలో మంత్రి కేటీఆర్ రూ.2 కోట్ల 60 లక్షల నిధులు మంజూరు చేశారని, ఆ నిధులను ప్రస్తుతం రూ.3 కోట్ల 5 లక్షలకు పెంచారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. గట్టుప్పలను చేనేత మోడల్‌గా తీర్చిదిద్దేందుకు మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, డీఓ రంజిత్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం, మాజీ సర్పంచు కర్నాటి అశోక్, సత్తయ్య, తుకారం తదితరులు ఉన్నారు.

హెల్త్ కార్డులు అందజేయాలని వినతి

గట్టుప్పల మండలంలోని చేనేత కార్మికులకు జియో ట్యాగ్, వర్క్ షెడ్, హెల్త్ కార్డులు అందించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్‌కు చేనేత సంఘం నాయకులు వినతి పత్రం అందించారు. చేనేత కార్మికులు నేసిన చీరలు నిల్వ ఉంచకుండా కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెరుపల్లి కృష్ణయ్య, అందె రాము, కుకుడాల అశోక్, యాదయ్య, మాణిక్యం, స్వామి, అంజయ్య, శ్రీహరి తదితరులు ఉన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నకిరేకల్ : గీత కార్మికులకు రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామని సీఎం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో మాజీ ఎంపీటీసీ రాచకొండ వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, కొండ శ్రీను, సైదులుగౌడ్, సునీల్, లక్ష్మణ్, యాదగిరి, శంకర్, రామకృష్ణ, వెంకన్న, నరేష్, వినయ్, శ్రీధర్, అంజయ్య, భూపతి శ్రీను, రవీందర్, నాగరాజు, గణేశ్, అమీర్‌పాష పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



మాట్లాడుతున్న కమిషనర్ రమణాచారి

నల్లగొండ టూటౌన్ : రానున్న వర్షాకాలానికి సంబంధించి అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. గురువారం నీలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులు, వార్డు ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసినందున ప్రాణ, ఆస్తి నష్టాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి కుంటలు, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాల తొలగింపు, అభివృద్ధి జరుగుతున్న ప్రాంతాల్లో సూచిక బోర్డుల ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. బోర్లు పడని వాటిని వెంటనే పూడ్చివేయాలని, కల్వర్టులు ఉన్న ప్రాంతాల్లో భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నాలాల పూడికతీత, దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, డీఈలు అశోక్, వెంకన్న, నరసింహారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన అన్నదాతలు



రాస్తారోకో చేస్తున్న రైతులు

నకిరేకల్ : తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని కోరుతూ మండలంలోని తాటికల్ ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసిన రైతులు గురువారం తాటికల్-నల్లగొండ రోడ్డుపై రాస్తారోకోకు దిగారు. కొనుగోళ్లు వేగంగా చేయకపోవడంతో అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యం తడిసి మొలకెత్తుతున్నాయని రైతులు వాపోయారు. కేంద్రంలో నిర్వాహకులు సీరియల్ ప్రకారం కాకుండా ఇష్టం వచ్చినట్లు ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నారని ఆరోపించారు. లారీల కొరత పేరుతో మందకొడిగా కొనుగోళ్లు చేస్తున్నారని అన్నారు. రాస్తారోకో దగ్గరకు పోలీసులు చేరుకుని రైతులతో, కేంద్ర నిర్వాహకులతో మాట్లాడడంతో రైతులు రాస్తారోకో విరమించారు.

వంటావార్పుతో పంచాయతీ కార్యదర్శుల నిరసన



కట్టంగూర్ : వంటావార్పు చేస్తున్న కార్యదర్శులు

నల్లగొండ టౌన్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని డీవైఎస్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట కార్యదర్శుల దీక్ష శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుండాల నరేష్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం ఏడోరోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు వంటావార్పు కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వి.అశోక్, ఎస్ శ్రీను, అనిల్, జనార్దన్, జి.శివ, ఇ. రవీందర్, ఉపేందర్, సైదులు, తన్వి, సుష్మ, సంధ్య, సంతోష్, సురేష్, వెంకటేష్, కల్పన పాల్గొన్నారు.

7వ రోజుకు చేరిన సమ్మె

నకిరేకల్ : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని నకిరేకల్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 7వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనుగౌడ్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలడుగు నగేష్, మైల శ్రీనివాస్, జానీ, నడికుడి నవీన్, శివ లింగం పంచాయతీ కార్యదర్శులు సురేష్, బండి కిరణ్, కొండ ప్రవీణ్, అరుణ్, భరత్, రమేష్,, శంకర్ అంజయ్య తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె గురువారం ఏడోరోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా కార్యదర్శులు సమ్మె శిబిరం వద్ద వంటావార్పు నిర్వహించారు. సంఘం నాయకులు నగేష్, గీతాంజలి, రాంబాబు, శ్రీకాంత్, ఆంజనేయులు, శారద, జానకమ్మ, శ్రావణి, సుమ, స్వరూప, రేణుక, రాణి, నాగమణి, శ్వేత, శామ్యూల్, రామస్వామి, కృష్ణారెడ్డి, రాజ్‌కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలో జేపీఎస్‌లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె గురువారం ఏడో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో ఆయా గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వీబీకేపై చర్యలు తీసుకోవాలని వినతి

కనగల్ : మండల పరిధిలోని పొనుగోడు ధాన్యం కొనుగోలు కేంద్రంలో అక్రమాలకు పాల్పడుతున్న వీబీకే సుజాతపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతు పులకరం అశోక్ గురువారం తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతి పత్రం అందజేశాడు. కాగా రైతుల ఫిర్యాదు మేరకు పొనుగోడు సెంటర్‌ను తహసీల్దార్ శ్రీనివాస్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు సీరియల్ పాటించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. మిల్లుల యాజమాన్యాలతో మాట్లాడి త్వరితగతిన ధాన్యం దిగుమతి అయ్యే విధంగా చూస్తామన్నారు.

కట్టంగూర్ తహసీల్దార్‌గా శ్రీనివాస్‌రెడ్డి

కట్టంగూర్ : కట్టంగూర్ మండల తహసీల్దార్‌గా పి.శ్రీనివాస్‌రెడ్డి గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ దేశ్యా నాయక్ బదిలీపై కలెక్టరేట్‌కు వెళ్లారు. మర్రిగూడ మండల తహసీల్దార్‌గా పనిచేసిన శ్రీనివాసరెడ్డి బదిలీపై కట్టంగూర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారాని తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

శ్రీ బాలనర్సింహస్వామి కల్యాణోత్సవాలు ప్రారంభం



ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్తున్న భక్తులు

చిట్యాల : పట్టణ శివారులోని ప్రసిద్ధ శ్రీ బాలనర్సింహస్వామి కల్యాణోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఉత్సవ విగ్రహాలను పట్టణంలోని శివాలయం నుంచి ఊరేగింపుగా పూలతో అందంగా అలకరించిన వాహనంలో శ్రీ బాలనర్సింహస్వామి ఆలయానికి తరలించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు ఉత్సవ విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, పందిరి గీతారమేష్, కోనేటి కృష్ణ, ఆలయ చైర్మన్ కాకులారపు బొర్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జిట్ట బోందయ్య, రంగా వెంకన్న, చిరబోయిన యాదయ్య, శీలా సత్యనారాయణ, జిట్ట శేఖర్, జయారపు శివప్రసాద్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

నకిరేకల్ : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య నిర్వాహకులను కోరారు. గురువారం నకిరేకల్ వ్యవసాయ మార్కెట్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు.

వికసించిన 'మే' పుష్పం

చిట్యాల : పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర హిల్ కాలనీకి చెందిన సీహెచ్.రవీంద్రనాథ్ ఇంటి పెరటిలో నాటిన మొక్కకు గురువారం మే పుష్పాలు వికసించాయి. అందంగా ఉన్న మే పుష్పాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ప్రతియేటా మే మాసంలో ఈ పుష్పాలు వికసిస్తాయని రవీంద్రనాథ్ తెలిపారు.



క్రైస్తవులకు అండగా సీఎం కేసీఆర్



మాట్లాడుతున్న రేఖల భద్రాద్రి

నల్లగొండ : క్రైస్తవులకు అండగా కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని క్రైస్తవ సంఘం జిల్లా అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రేఖల భద్రాద్రి అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం క్రైస్తవులకు క్రిస్మస్ పండుగకు గిఫ్టులు అందజేస్తోందని, క్రైస్తవులను ఎన్నో విధాలుగా ఆదుకుంటోందని అన్నారు. అదేవిధంగా శ్మశానవాటికలకు కావాల్సిన స్థలాలు కూడా ఏర్పాటు చేయాల్సిందిగా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. తాను అన్నమ్మ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతూ క్రైస్తవులకు ఎంతో అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ పాస్టర్ పీఆర్ డేవిడ్, సిల్వియా డేవిడ్, వివిధ బ్రాంచీలకు చెందిన పాస్టర్లు, క్రిస్టియన్లు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆగని వసూళ్లు !

- క్వింటాకు రూ.2 చొప్పున రైతుల నుంచి వసూలు
- ధాన్యం కాంటాలో సీరియల్ పాటించని నిర్వాహకులు
- ఇబ్బందులు పడుతున్న రైతులు



గుండ్రపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరబెడుతున్న రైతులు

చండూరు : మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామంలో ఎన్‌డీసీఎంఎస్ (నాగార్జున జిల్లా కో-ఆపరేటీవ్ మార్కెటింగ్ సొసైటీ) లకినేనిగూడెం బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఆడింది ఆట.. పాడింది పాటగా నడుస్తోంది. నిబంధనలు పక్కకు పెట్టి తాము చెప్పిందే వేదమని నిర్వాహకులు ముందుకు సాగుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖం చూసి ధాన్యం కాంటా వేస్తున్నారని, దీంతో ముందు వరుసలో ఉన్న వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు అంటున్నారు. ఇదంతా ఓ ఎత్తయితే ప్రతి క్వింటాకు రూ.2 నగదు వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. నగదు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే అనేక సాకులు చూపుతూ ధాన్యం కాంటా వేయడం ఆలస్యం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కాంటా వేసేందుకు 25 రోజులుగా వేచి చూడాల్సి వస్తోందని రైతులు అంటున్నారు.

తాలు పేరుతో ..

లకినేనిగూడెం కొనుగోలు కేంద్రంలో 40 కిలోల ధాన్యం బస్తాకు 41 కిలోల 200 గ్రాముల వరకు తూకం వేస్తున్నారు. మిల్లుకు చేరుకున్న తర్వాత మిల్లర్లు క్వింటాకు 2 నుంచి 3 కిలోల వరకు తాలు పేరుతో కట్ చేస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాను 408 బస్తాలు కేంద్రంలో అమ్మితే తాలు ఎక్కువగా ఉందని కట్ చేస్తామని మిల్లు యాజమానుల నుంచి సమాచారం వచ్చిందని, ఎంత కట్ చేస్తారో పూర్తిగా చెప్పలేదని గుండ్రపల్లి గ్రామానికి చెందిన ఎల్దండ యాదగిరిరెడ్డి సాక్షికి తెలిపారు.


ఇష్టానుసారంగా కాంటా వేస్తున్నారు



సీరియల్ పాటించకుండా నిర్వాహకులు ఇష్టానుసారంగా కాంటా వేస్తున్నారు. 40 కిలోల బస్తా 41 కిలోల 200 గ్రాముల వరకు తూకం వేస్తున్నారు. ప్రతి క్వింటాకు రూ.2 చొప్పున వసూలు చేస్తున్నారు. ఎందుకు వసూలు చేస్తున్నారని అడిగితే ఖర్చులు ఉంటాయని, లారీలకు ఇవ్వాలని చెబుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

-భూతరాజు నర్సింహ, రైతు గుండ్రపల్లి

క్వింటాకు రూ.2 వసూలు చేస్తున్నారు



ప్రతి క్వింటాకు కేంద్రం నిర్వాహకులు రూ.2 చొప్పున వసూలు చేస్తున్నారు. సీరియల్ పాటించకుండా ఇష్టమొచ్చిన రైతుకు చెందిన ధాన్యం కాంటా వేస్తున్నారు. అధికారులు కేంద్రాన్ని సందర్శించలేదు. రైతులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

-పద్మారెడ్డి, రైతు, గుండ్రపల్లి

అవినీతి ఎమ్మెల్యేల పేర్లు సీఎం వెల్లడించాలి



ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కేతేపల్లి : దళితబంధు పథకం అమలులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లను సీఎం కేసీఆర్ వెంటనే వెల్లడించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్‌మాదిగ డిమాండ్ చేశారు. కేతేపల్లిలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలపై సీఎం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో హైకోర్టు జోక్యం చేసుకుని అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలపై కేసులు నమోదు చేసేలా పోలీసులను ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ జిల్లా నాయకుడు వంగూరి ప్రసాద్, మండల అధ్యక్షుడు పందిరి రమేష్, పెరిక సందీప్, దండు ఎల్లయ్య, వంగూరి సురేష్, ప్రశాంత్ వడ్డె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.